**INDEPENDENCE DAY CELEBRATIONS**

Independence Day Celebrations for the year 2023 was conducted by the Usha Rama College on 15th August, 2023. This programme was planned in a way to hoist our national flag and flash mob.









USHA RAMA

జరుగుపుకున్నారు.

**గన్నవరం ఆగస్టు 15 (ప్రభన్యూస్):** స్థానిక వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ క్రీడా మైదానం లో స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మడుపల్లి బాలకృష్ణమూర్తి, సెక్రటరీ వీసం ప్రసాదరావు, ట్రెజరర్ గంప సాంబశివరావు, ట్రాక్ సభ్యులు టంకాల జగన్, ఎక్స్ మిల్ట్రీమెన్ సుబ్రహ్మణ్యేశ్వర రావు, శ్రీనివాస రెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వీవీ కృష్ణమోహన్, పూర్వ ప్రధానోపాధ్యాయులు వీసం నరసింహారావు, విస్వభారతి విద్యాసంస్థ ఎస్ డి లాల్ పాల్గొన్నారు.

**హనుమాన్ జంక్షన్ ఆగస్టు 15( ప్రభన్యూస్ )**

77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాజా వాసిరెడ్డి మనోజ్ కువూర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గన్నవరం నియోజవర్గ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురావేశారు. అనంతరం రాజా వాసిరెడ్డి మనోజ్ కువూర్ మాట్లాడుతూ దేశభక్తితో మీ హృదయాలను నింపుకోవాలని, ఈరోజు ఇలా వేడుక జరుపుకోవడానికి ఎంతో మంది త్యాగదనుల ప్రాణ త్యాగల ఫలితమే ఈ స్వాతంత్ర దినోత్సవమని స్వాతంత్ర సమరయోధులందరికీ గుర్తుచేసుకొని వారి అడుగు జాడల్లో నడవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఉంగుటూరు,ఆగస్టు 15(ప్రభన్యూస్):** ఉంగుటూరు పోలీసు స్టేషన్‌లో ఎస్సై జి.రాజు,ఆత్కూరు పోలీసు స్టేషన్‌లో ఎస్సై టి.సూర్యశ్రీనివాస్,తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు డి.వనజాక్షి,మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపిడివో జివిఎస్‌వి శేషగిరిరావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాలలో వైఎస్ ఎంపిపిలు వీరంకి కుసుమ,కోట్నాని చంద్రశేఖర్, ఎపిఎం ఎం.సాంబశివరావు,ఎపివో వినీల,ఎమ్యీవో-2 జె.సాంబశివరావు,కార్యాలయాల









సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తేలప్రోలు ఉషారామ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో డైరెక్టర్ డాక్టర్ కె.రాజశేఖరరావు , ప్రిన్సిపాల్ డాక్టర్ జీవికెఎస్‌వి ప్రసాద్ మాట్లాడారు.



epaper.eenadu.net



ఉంగుటూరు : తేలప్రోలు ఉషారామా కళాశాలలో..

Date : 16/08/2023 EditionName : ANDHRA PRADESH( AMARAVATI KRISHNA ) PageNo : 07




తేలప్రోలు ఉషారామాలో..

...దునూరు
...నారాయణ,
...ార్, ఏజీ
...హనరావు,
... యూనిట్
...రవేశారు.

...ద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కార్యాలయంలో ఎంపీపీ వై.నగేష్, ఎంపీడీవో కె.జోగేశ్వరరావు, సర్కిల్ కార్యాలయం వద్ద సీఐ నరసింహమూర్తి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై జనార్దన్, టీడీపీ బాపులపాడు మండల కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో సీఐటీయూ నాయకులు నల్లి ఆంజనేయులు, హనుమాన్‌జంక్షన్ లయన్స్ క్లబ్ వద్ద కళ్లేపల్లి నారాయణరావు జాతీయ జెండాలను

వేదికపై మోహన్ స్పింటెక్స్ ఎండీ వల్లభనేని సుధాకర్ చౌదరి 100 అడుగుల జాతీయ జెండా ఎగురువేశారు.

**ఉంగుటూరు మండలంలో..**

**ఉంగుటూరు :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డి.వనజాక్షి, ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీవో జీఎస్‌వీ శేషగిరిరావు ,ఉంగుటూరు పోలీస్‌స్టేషన్లో ఎస్సై జి.రాజు, ఆతుక్కూరు పీఎస్‌లో ఏఎస్సై రామారావు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. డీటీ శ్రీలత, ఆర్ఐ శంకర్, వైస్ ఎంపీపీ వీరంకి కుసుమ, ఏవో ఎన్.బసవయ్య, ఈవోపీఆర్డీ ఎం.అమీర్‌బాషా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

● తేలప్రోలు ఉషారామా ఇంజరీరింగ్ కళాశాల్లో విద్యార్థులు జాతీయ జెండాలు చేతబట్టి భారత్‌మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం, డైరెక్టర్ కె.రాజశేఖరరావు, ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మహానీయుల త్యాగాలను స్మరించుకోవాలి: డైరెక్టర్ డా.రాజశేఖర్




**ఉంగుటూరు, ఉదయతార :** స్వాతంత్ర పోరాటంలో మహానీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారు చూపిన బాటలలో ముందుకు సాగాలని ఉషారామ కళాశాల డైరెక్టర్ డా కె రాజశేఖర్ విద్యార్థులకు సూచించారు. మండలంలోని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం77 వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉషారామ విద్యార్థిని విద్యార్థులు కళాశాలలో దేశభక్తి గీతాలను ఆలపింప చేస్తూ,నిత్య ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి కె ఎస్ వి ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు .అనంతరం ఆజాద్ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా చైర్మన్ సుంకర రాంబ్రహ్మం నేతృత్వంలో విద్యార్థులు మొక్కలు నాటీ ర్యాలీ, తదితర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

